బుల్బుల్ పిట్టసంగీతం

(హోర్స్ ఆండర్సన్ వ్రాసిన ఇంగ్లీషు కథ ఆధారం)

రచన
నంధూరిరామమోహనరావు.

మనవదేశానికి ఈశాన్యంగా చైనా అని ఒకదేశమున్నది, అది మనదేశంకంటే వైశాల్యంలోను జనాభాలోను చాలా పెద్దది ఆ దేశాన్ని పూర్వం హోటంగ్ అనే గొప్ప చక్రవర్తి పరిపాలిస్తుండేవాడు ఆయన భవనం వంటిది ప్రపంచంలో మరెక్కడాలేదు అదివనమంతా రంగురంగుల చలవరాళ్లతో కట్టారు భవనం చుట్టూ తోటలో ఎన్నోరకాల చెట్లు,లతలు,వాటికి ఎన్నోరకాలపువ్వులు, వాటి కొమ్మలపై ఎన్నోరకాలపక్షులు వుండేవి తోటమధ్యలో విశాలమైనసరస్సు. ఆ సరస్సుప్రక్కన నలుపు నలుపుగా మామిడిచెట్లు. సరస్సులో తెల్లటిబాతుల ఒయ్యారపు జంటలు ఆతోటవైభవం వర్ణించటానికి వీలు లేదు చైనా చక్రవర్తికి అందము అంటే ప్రాణముకంటే విలువైనది అందుకని ప్రపంచంలోవుండే అందమైన వస్తువుల నన్నిటినీ తన రాజధానిలో చేర్చాడు. అక్కడి వింతలు చూడడానికి దేశదేశాల నుంచి యాత్రికులువచ్చి "ఆహా! ఓహో!" అనుకొని వెళ్లిపోతుండేవారు. ఒకసారి ఆరాజధానిని చూచినవాళ్లకి అది ఎప్పటికీ మరుపువచ్చేది కాదు.

ఇవన్నీ ఏమిటిగాని, ఆతోటలో ఒక బుల్బుల్ పిట్టవుండేది. అది పాడుతుంటే తోట అంతా నిశ్శబ్దంగా వినేది దారిన పోయే కాపరిపిల్లలుకడవలుదించి "ఎక్కడ వున్నదీ పిట్ట?" అని కాట్టెట్టినీ వెదికే వాళ్లు కానిబుల్బుల్ ఎవ్వరికీ ఎప్పుడూ కంటపడేదికాదు.

దూరదేశాలనుంచి వచ్చేయాత్రికులు రాజధాని సౌందర్యాన్ని ఎంతో మెచ్చుకునేవారు కాని తోటలోకివెళ్లి,బుల్బుల్ పాటను విన్నప్పుడు "ఓహ్, ఇదీ అన్నిటికంటే మించినది ఇంతకొప్ప పాటకన్నా కలిగిన చైనాచక్రవర్తి ఎంత ధన్యుడు" అని అనుకునేవాళ్లు. తమతమదేశాలకు పోయి, అక్కడ చైనా రాజధానిని, రాజభవనాన్ని, తోటనీ, బుల్బుల్ పాటను అందరికీ వర్ణించిచెప్పేవారు పండితులు, గొప్పగొప్ప కవులు వీటిని పొగడుతూ బోలెడు పుస్తకాలు వ్రాశారు.

ఒకసారి హిందూదేశపు కవులువ్రాసిన పుస్తకాలు కొన్ని చైనా చక్రవర్తికి చేరాయి ఆయన వాటిని చదివాడు అన్నిటిలోనూ తనభవనంకంటే, తోటకంటే బుల్బుల్ గొప్పదని వర్ణించబడింది ఆయనకు ఆశ్చర్యంవేసింది. ఇంతకొప్ప పక్షి తన తోటలోవుండగా, ఆసంగతి దేశదేశాలకు ప్రాకిపోగా, తా నెప్పుడు బుల్బుల్ పాటను వినలేదు. అసలికి బుల్బుల్ అనేపిట్టవుందని కూడా తెలియలేదు.

ఇదేదో కనుక్కోవాలని చక్రవర్తి మంత్రిని పిలిచాడు మంత్రికి ఎప్పుడూ రాజకార్యాలే తప్ప, మరోగొడవలేదు తనకు బుల్బుల్ పేరే ఎప్పుడూ చెవికి సోకలేదన్నాడు మంత్రి ఏమైనాసరే, లేత్రప్రొద్దుటికల్లా బుల్బుల్‌ను నాదర్బారులో హాజరు పెట్టాలని చక్రవర్తి మంత్రికి ఆజ్ఞాపించాడు

మంత్రికి ఈఆజ్ఞతో ఛాపువచ్చిపడింది దర్బారులో కూర్చునేసామంతుల్ని, పెద్దమనుషుల్ని అనేకమందిని అడిగిచూశాడు. కాని ఒక్కరికీ బుల్బుల్‌నగూర్చి తెలియదు, చివ్వరికి తోటమాలిని అడిగాడు. తోటమాలి ఇల్లా అన్నాడు

"బుల్బుల్ పిట్ట సంగీతం పాడుతుంటే నే నేకేసారు విన్నాను అది చిన్నప్రతి వాళ్లకి కళ్ళవెంబడి నీళ్లు తప్పకుండా వస్తాయి. కాని అది ఎక్కడవుంటుందో నాకు తెలియదు. చిన్నకూతురు కొక్క దానికే తెలుసు"

పరే, తోటమాలి చిన్నకూతురు పడిగారు ఆపిల్ల మంత్రినీ, యితరుల్ని తనతో తీసుకుపోవడానికి ఈశాన్యంగా చైనా అని ఒకదేశమున్నది, అది మనదేశంకంటే వైశాల్యంలోను జనాభాలోను చాలా పెద్దది ఆ దేశాన్ని పూర్వం హోటంగ్ అనే గొప్ప చక్రవర్తి పరిపాలిస్తుండేవాడు ఆయన భవనం వంటిది ప్రపంచంలో మరెక్కడాలేదు ఆభవనమంతా రంగురంగుల చలవరాళ్లతో కట్టారు భవనం చుట్టూ తోటలో ఎన్నోరకాల చెట్లు,లతలు,వాటికి ఎన్నోరకాలపువ్వులు, వాటి కొమ్మలపై ఎన్నోరకాలపక్షులు వుండేవి తోటమధ్యలో విశాలమైనసరస్సు. ఆ సరస్సుప్రక్కన నలుపు నలుపుగా మామిడిచెట్లు. సరస్సులో తెల్లటిబాతుల ఒయ్యారపు జంటలు ఆతోటవైభవం వర్ణించటానికి వీలు లేదు చైనా చక్రవర్తికి అందము అంటే ప్రాణముకంటే విలువైనది అందుకని ప్రపంచంలోవుండే అందమైన వస్తువుల నన్నిటినీ తన రాజధానిలో చేర్చాడు. అక్కడి వింతలు చూడడానికి దేశదేశాల నుంచి యాత్రికులువచ్చి "ఆహా! ఓహో!" అనుకొని వెళ్లిపోతుండేవారు. ఒకసారి ఆరాజధానిని చూచినవాళ్లకి అది ఎప్పటికీ మరుపువచ్చేది కాదు.

ఇవన్నీ ఏమిటిగాని, ఆతోటలో ఒక బుల్బుల్ పిట్టవుండేది. అది పాడుతుంటే తోట అంతా నిశ్శబ్దంగా వినేది దారిన పోయే కాపరిపిల్లలుకడవలుదించి "ఎక్కడ వున్నదీ పిట్ట?" అని కాట్టెట్టినీ వెదికే వాళ్లు కానిబుల్బుల్ ఎవ్వరికీ ఎప్పుడూ కంటపడేదికాదు.

దూరదేశాలనుంచి వచ్చేయాత్రికులు రాజధాని సౌందర్యాన్ని ఎంతో మెచ్చుకునేవారు కాని తోటలోకివెళ్లి,బుల్బుల్ పాటను విన్నప్పుడు "ఓహ్, ఇదీ అన్నిటికంటే మించినది ఇంతకొప్ప పాటకన్నా కలిగిన చైనాచక్రవర్తి ఎంత ధన్యుడు" అని అనుకునేవాళ్లు. తమతమదేశాలకు పోయి, అక్కడ చైనా రాజధానిని, రాజభవనాన్ని, తోటనీ, బుల్బుల్ పాటను అందరికీ వర్ణించిచెప్పేవారు పండితులు, గొప్పగొప్ప కవులు వీటిని పొగడుతూ బోలెడు పుస్తకాలు వ్రాశారు.

ఒకసారి హిందూదేశపు కవులువ్రాసిన పుస్తకాలు కొన్ని చైనా చక్రవర్తికి చేరాయి ఆయన వాటిని చదివాడు అన్నిటిలోనూ తనభవనంకంటే, తోటకంటే బుల్బుల్ గొప్పదని వర్ణించబడింది ఆయనకు ఆశ్చర్యంవేసింది. ఇంతకొప్ప పక్షి తన తోటలోవుండగా, ఆసంగతి దేశదేశాలకు ప్రాకిపోగా, తా నెప్పుడు బుల్బుల్ పాటను వినలేదు. అసలికి బుల్బుల్ అనేపిట్టవుందని కూడా తెలియలేదు.

రచన
నంధూరిరామమోహనరావు.

ఇదేదో కనుక్కోవాలని చక్రవర్తి మంత్రిని పిలిచాడు మంత్రికి ఎప్పుడూ రాజకార్యాలే తప్ప, మరోగొడవలేదు తనకు బుల్బుల్ పేరే ఎప్పుడూ చెవికి సోకలేదన్నాడు మంత్రి ఏమైనాసరే, లేత్రప్రొద్దుటికల్లా బుల్బుల్‌ను నాదర్బారులో హాజరు పెట్టాలని చక్రవర్తి మంత్రికి ఆజ్ఞాపించాడు

మంత్రికి ఈఆజ్ఞతో ఛాపువచ్చిపడింది దర్బారులో కూర్చునేసామంతుల్ని, పెద్దమనుషుల్ని అనేకమందిని అడిగిచూశాడు. కాని ఒక్కరికీ బుల్బుల్‌నగూర్చి తెలియదు, చివ్వరికి తోటమాలిని అడిగాడు. తోటమాలి ఇల్లా అన్నాడు

"బుల్బుల్ పిట్ట సంగీతం పాడుతుంటే నే నేకేసారు విన్నాను అది చిన్నప్రతి వాళ్లకి కళ్ళవెంబడి నీళ్లు తప్పకుండా వస్తాయి. కాని అది ఎక్కడవుంటుందో నాకు తెలియదు. చిన్నకూతురు కొక్క దానికే తెలుసు"

పరే, తోటమాలి చిన్నకూతురు పడిగారు ఆపిల్ల మంత్రినీ, యితరుల్ని తనతో తీసుకుపోవడానికి



కార్మికులు పనిపాటల్లోకి వెళ్ళినప్పుడు వారి పిల్లలను కనిపెట్టి సంరక్షించటానికి బళ్లారి మహిళలు ఒక సంరక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధాని కుమారస్వామిరాజా, రెవెన్యూమంత్రి సీతారామరెడ్డిగార్లు ఈ కేంద్రాన్ని దర్శించినప్పటి చిత్రం. మొదటివరస నుంచున్నవారు ఎడమనుంచి (1) కైరింగు స్కూల్ ప్రధానోపాధ్యాయిని పద్మావతీదేవి (2) సీతారామరెడ్డి (3) లక్ష్మీదేవి (4) రాయ్‌పతి (5) కుమారస్వామిరాజా (6) డా॥ యెర్రిశాన్‌పతి (7) మనోరమాబాయి (8) పద్మావతి చెట్టిగార్లు.

లేదు. దానిపాటను అంతా మెచ్చుకున్నారు చక్రవర్తికి నిజమైన బుల్బుల్ పాడినప్పుడల్లా తనకు తెలియకుండానే కళ్ళనీళ్లు తిరిగేవి. ఈ కొత్తపిట్ట పాడితే కళ్ళనీళ్లురాలేదు అయినా ప్రాణంలేని యంత్రపుపిట్ట అంతిచక్కగా పాడగలిగినందుకు ఆయన చాలా ఆనందించాడు.

తరువాతి నిజమైన బుల్బుల్‌ను పాడమంటానని అటుపేపు తిరిగాడు. కాని అదిఏదీ? ఎగూచూడకుండా, అదిఎప్పుడో ఎగిరిపోయింది. "పోతే పోయిందిలే, చెడవపిట్ట అంతకంటే మంచిదివచ్చింది" అనిఅంతా అనుకున్నారు.

ఆరోజునుంచీ యంత్రపుపిట్ట అస్థానగాయకి అయింది. ప్రతిరోజూపొద్దినపాటనే అది పాడేది దిన్నపాటనే చక్రవర్తి మళ్ళీమళ్ళీ వినేవాడు. దాని ప్రఖ్యాతి దేశదేశాలకు ప్రాకింది యంత్రపు బుల్బుల్‌మీద కవులెన్నో పద్యాలురాయలేసు కాని దానిని తెచ్చిన జపాన్‌నుంచి 2500 పేజీలపుస్తకంరాశాడు అందులోయంత్రపుపిట్ట ఎల్లాపాడగలదు తోండీ, ఆపాటరాగం, తాళం, అర్థం అన్నీ వివరంగారాశాడు ఆపుస్తకం ఎవ్వరికీ అర్థంకాలేదు. కాని దానిబరువునిచూసి అందులోని కష్టమైనపాటల్ని చూసి అంతా మెచ్చుకున్నారు కొన్నాళ్ళకు నిజమైన బుల్బుల్‌ను ప్రజలంతా మరిచిపోయారు.

అయిదేళ్లు గడిచాయి. చక్రవర్తి ముసలివాడయ్యాడు ఒకరోజున ఆయనకు హఠాత్తుగా జబ్బుచేసి మంచానపడ్డాడు. ఎందరెందరో వైద్యులు వచ్చినందులిచారు, కానివయంకాలేదు ఇకఎన్నోరోజులు బ్రతికడని ప్రజలూ, మంత్రులు అంతా ఎదురుకున్నారు. చక్రవర్తి అంటే అందరికీ అంతోప్రేమ. అందుకని అందరూ దీనులు పెట్టుకున్నారు.

చక్రవర్తికి రెండో అంతస్తులో వసారాలో పక్కవేశారు. దానిమీదపడుకుని ఆయన మరణబాధ పడుతున్నాడు దూరంగా తోటలోని చెట్లలోకి చంద్రుడు అస్తమిస్తున్నాడు చక్రవర్తి చనిపోయాడనుకుని చుట్టుప్రక్కల ఎవ్వరూలేకుండా వెళ్ళిపోయారు. మంచంపక్కన బంగారు పీటమీద యంత్రపుబుల్బుల్ వున్నది. తాను చనిపోయేముందుకొక్కసారిబుల్బుల్ పాట వినాలని చక్రవర్తి అనిపించింది. కాని ఏళ్ళ తరబడిగా మింటువున్న ఒకేపాటను వినటానికి ఆయనకు విరుగు లేకపోయింది. నిజమైన బుల్బుల్ వుంటే పాడిన పాట పాడకుండా క్రొత్తది వినిపించగలదు. కాని అదిలేదు. దానిఛాయను చూసి ఏ ఏళ్లు గడిచాయి

చక్రవర్తి మరణబాధ పడుతున్నాడు మంజెలమీద పర్వతమంత బరువుగా మృత్యు జీవితకాంక్షున్నది దానికళ్ళల్లోంచి నిస్సహాయరాలుతున్నది చేతుల్లో పెద్దకారా వున్నది దానిలో భయంకర రూపంచూసి చక్రవర్తి మరింత భయం, బాధపొందాడు. "ఇప్పుడు వాచిన్ని బుల్బుల్ వుంటే ఎంతబాగుండేది?" అనుకున్నాడు

ఇంతలోకే దూరంనుంచి సన్నటి, తియ్యని గొంతు వినిపించింది. నిజమైన బుల్బుల్ గొంతుక అది చక్రవర్తిబాధను, ఆబాధా భరించలేక ఆకలు అరచిన అరుపు అది అన్నది ఇన్నాళ్ళూ ఎవరికీ కనబడకుండా దాక్కున్న గూటిలోనుంచి అది వచ్చిందో

దానికంఠం వినపడగానే చక్రవర్తి బాధ కొంచెం తగ్గింది. వళ్ళంతా ఉత్సాహంతో ఉప్పొంగింది లేచికూర్చుని, "రా, నాబుల్బుల్! నీకోసం ఎదురు చూస్తున్నాను" అన్నాడు

బుల్బుల్ దగ్గరకు వచ్చింది. మంచం పట్టేమీదకూర్చుని పాడింది. ఆపాటను మృత్యుదేవతకూడా వశపరచకమై విన్నది కిలకిలలతో జవాబిచ్చింది

మంత్రి చాలాసంతోషపడ్డాడు బుల్బుల్‌నకనుక్కోగలిగానని తనకు చక్రవర్తి గొప్ప బహుమానమిస్తాడని గర్వపడాడు

మర్నాడు దర్బారుమందిరమంతా అద్భుతంగా అలంకరింపబడింది. జనం కూర్చోటానికి పట్టుతివాచీలు పరిచారు. ఎత్తైన బంగారుపీట మీద బుల్బుల్ కూర్చోటానికి ఏర్పాటుచేశారు సామంతులు, ప్రజలు అనేకమంది బుల్బుల్ పాటను వినాలని ఉత్సాహంగా వచ్చారు. చక్రవర్తి వచ్చి బుల్బుల్‌కు దగ్గరలో సింహాసనం మీద కూర్చున్నాడు.

బుల్బుల్ పిట్ట పాడింది. ఆపాటకి చక్రవర్తికళ్ల వీళ్లు తొటతొట కారాయి, అదిచూచి బుల్బుల్ ఇంకా తియ్యగా పాడింది. అప్పుడు చక్రవర్తి లేచి బుల్బుల్‌ను తుద్దు పెట్టుకొని, "నీకేకావాలంటే అది ఇస్తాను, కోరుకో" మన్నాడు

"చక్రవర్తి నా పాట విని కళ్లనీళ్లు రార్చారు అదే నాకు బహుమానం. ఇంకేమీ అక్కర్లేదు" అన్నదిబుల్బుల్

ఈవినయాన్ని చూసి అందరూ సంతోషించారు. బుల్బుల్ పాట చాలబాగుం "పాడు, ఇంకా పాడు" అన్నది మృత్యువు

ఎవరికీ తెలియని ఒక దూరదేశంలో, ప్రొద్దుగ్రుంకే వేళ చల్లని గాలిని, దానికి తలబూపే చెట్లకొమ్మలనీ, మాగ్యాకుగా గానే తెలగా వికసించే తామరపువ్వుల్నీ వర్ణిస్తూ బుల్బుల్ పాడింది. చెట్లకింద ఎండ చెంపన ఎగిరెలేళ్ళు, సరస్సులో అలలకు ఎదురీత యీదే హంసలు, పొద్దున పూట పచ్చిక నిలచిన మంచుబొట్లు, వాటిమీద ఆకులమీద నాట్యం చేసే సూర్యుడి కాంతులు ఇవన్నీ తన పాటలో వర్ణించింది.

మృత్యుదేవత ఈ క్రొత్త దేశాన్ని ఎప్పుడూ చూడలేదు. అది ఎప్పుడూ చూపేది శ్మశానాలే అందుకని అదేశం చూడాలనిపించి మృత్యువుచక్రవర్తిగుండె మీదనుంచి ఎగిరి వెళ్లిపోయింది

చక్రవర్తి బ్రతికాడు. ఆయనను పట్టుకున్న ఒబ్బు వదలిపోయింది

"నువ్వు నా ప్రాణాలను రక్షించావు. నీకు ఎల్లా తీర్చుకోగలను బుల్బుల్!" అన్నాడు

"మీరు నాకు ఇవ్వవలసినదేమీ లేదు. దటపాడినప్పుడు మీకళ్ళు నిండా నీళ్లు వచ్చాయి. ఇప్పుడు అవి కనిపిస్తున్నాయి నీవు నుండెలో నించినప్పుడే ప్రతి కన్నీటిబొట్టూ నాకొకముత్యం వంటిది ఇదేనాకు బహుమానం." అన్నది బుల్బుల్.

"యంత్రపు బుల్బుల్ నా ప్రాణాలను రక్షించలేకపోయింది దానిపాటలో ప్రాణం లేదు. అదికృత్రిమం దానిని పగలగొట్టివేస్తాను" అన్నాడాయన.

"వద్దు, చక్రవర్తీ! దానికి చేతనైనట్టు అదిపాడింది దానికి ప్రాణంలేకుండా దాని మీద మీకు కోపమెందుకు? నేనిక్కడుంటే మీకు స్నేహితురాలిగా వుంటాను. కాని యీఆధివనంలో, యిదివరకటి పంజరంలో వుండలేను. నాకు బుద్ధి పుట్టినప్పుడు వచ్చి మీకు పాటలు వినిపిస్తాను. అనందాన్ని గూర్చి, దుఃఖాన్ని గూర్చి, మంచిని, చెడనిని గూర్చి, పాడతాను. నాకు స్వేచ్ఛ కావాలి ఎందుకంటే నేను దేశమంతా తిరుగుతూ ఎక్కడెక్కడ కన్నీళ్ళు కనిపిస్తాయో, నిట్టూర్పులు వినిపిస్తాయో, దుఃఖం కనిపిస్తుందో అక్కడి కల్లా వెళ్లి వాళ్ళ దుఃఖాన్ని పోగొడతాను. ప్రపంచంలో సంగీతం ద్వారా సంతోషం పెదజల్లడమే నాపని. సెలవు." అని బుల్బుల్ పిట్ట హాయిగా పాటపాడుతూ వెళ్ళిపోయింది.

చక్రవర్తి అది వెళ్ళిన దోవ చూస్తూ, నిశ్చింతగా నిద్రపోయాడు

అన్నదమ్ములు

పూర్వము, ఒక వ్యవసాయదారుడుండెను. అతనికి ఇద్దరుకొడుకులు. పెద్ద కొడుకు పేరు మోహన్, రెండవ కొడుకు పేరు రాము మోహన్‌కు పెండ్లి అయినది. భార్యా పిల్లలతో నుండెను. అన్నదమ్ములిద్దరూ చాల ప్రేమగా యుండెడివారు. ఇట్లు కొంతకాలము జరిగెను. ముసలివాడైన తండ్రి చనిపోయెను. రాము, మోహనులిద్దరు తండ్రిఆస్తిని సమముగా పంచుకొనిరి. ఇద్దరు వేరుగా కాపురముండుటకు ఇండ్లు కట్టుకొని అందులో నివసించుచుండిరి. రామునకు ఇంకా పెండ్లి కాలేదు. మోహనుకు నలుగురు పిల్లలు.

పి. వి. లక్ష్మీదేవి

పంటకాలము వచ్చినది. పొలములలోని పంటను నూర్చి కుప్పకుప్పలుగా పోసిరి. రాము, మోహను లిద్దరిభూములు, ప్రక్కప్రక్కనే వున్నవి. ధాన్యము కుప్పలుగా పోయించి ఇద్దరన్నదమ్ములు సాయంత్రమునకు ఇంటికి వెళ్ళిరి. రాత్రి మోహన్ పరుండి తనలో ఇట్లాలోచించెను నేను పెద్దవాడిని, నాకు పిల్లలున్నారు. పెద్దవాళ్లు అయితే పిల్లలు సాయం చేస్తారు. నా తమ్ముడు రామునికి పిల్లలు లేరు. పెండ్లాము లేదు. వాడికి సాయం చేసేవారు లేరు. ఇలా అనుకుని వెంటనే లేచి పొలమునకు వెళ్లి తన ధాన్యపు గుట్టలోనుంచి నాలుగు బస్తాల ధాన్యము తీసి తమ్ముని ధాన్యపు గుట్టలో పోసివచ్చెను. అదేరాత్రి తమ్ముడు తన ఇంటిలో పడుకుని ఇట్లాలోచించెను. నాకు పిల్లలు లేరు; భార్య లేదు. నాకు పని చేసుకునేందుకు శక్తి యున్నది. నా అన్నకు పిల్లలున్నారు. భార్య వున్నది. నాకు వున్నంతే వానికి యున్నది; నాకు తినేందుకు మనుష్యులు లేరు. అన్నయ్యకు తినేందుకు మనుష్యులు వున్నారు. అని ఆలోచించి వెంటనే లేచి తన పొలమునకు వెళ్ళి తన ధాన్యపు గుట్టలోనుంచి నాలుగుబస్తాల ధాన్యము తీసి అన్నగారి గుట్టలో పోసి వచ్చెను. మరునటిరోజు, అన్నదమ్ములిద్దరు వెళ్లిచూడగా ఎవరి గుట్టలో ధాన్యము వారివి సమానముగా యున్నవి. ఇది యేమని ఆశ్చర్యపడిరి. రాత్రి అన్నగారు తాను చేసిన పని చెప్పెను. అది విని తమ్ముడు తాను చేసిన పని అన్నకు చెప్పెను. అప్పుడు వారిద్దరు ఒకరిపై నొకరికిగల ప్రేమకు చాల సంతోషించిరి. ఒకరి నొకరు కౌగిలించుకొని, నాటినుంచీ మరింత సుఖముగా నుండిరి.

క్రొత్త వేవేనుబ్బులు

7

కీర్తనల, స్థాయకనాక కాపరిపత్తు వారి యాజమాన్యాన జరిగిన సంగీత సభలో శాయన కార్దూరేత్యాది బిరుదాంకితులు త్రి త్రి త్రి మనోధండి మహారావ కళభాచార్యులవారు, సంగీతకళలోని వివిధ సంప్రదాయాలను వివరించుచూ ఈ మహోపన్యాసం చేశారు

సోదరసోదరులారా! ఆయా కాలములలో ఆయా దేశములలోని ఆయా మహాగాయకులు ఆయా సాంప్రదాయములను సృష్టించి కొందాండలే కాదు ఈనాడు మనదేశంలో మహాసాంప్రదాయాలన్నీ కట్టివెంటులాడి కేసుకొనివున్న కారణంగా, యే సాంప్రదాయం యే ప్రాంతంనుంచి వచ్చిందీ అనే ప్రసక్తితో పనిలేదు. కాగా, ఈవాఙ్మహోపన్యాసానికి గల ప్రయోజన మేమంటే, వివిధసాంప్రదాయముల స్వరూప స్వభావములనూ విశిష్టతలనూ వివరించి, ఆ మహాసాంప్రదాయాలను ప్రపంచించే విధానాలను మూలగా మనవి చేయుటం

నేడు పరివ్యాప్తమైవున్న అనంతకోటి సాంప్రదాయాలలోనూ అత్యంతప్రధానమైనవి కుంధపోత సంగీతం, పుష్పగూర్చు సంగీతం, సువ్వాపాయసుసంగీతం, గూబ తీపుసంగీతం, రుబ్బురోటిసంగీతం, రుంజ మోతసంగీతం, గోదాకసరత్ సంగీతం, కప్పీ పట్లసంగీతం పైకాస్టాయిల్ సంగీతం, సాహిత్యకూనీసంగీత-, మశోదండిసంగీతం, మార్జాలరాజసంగీతం, ముడిబిగ్గెసంగీతం, మాక్షీమపట్టీసంగీతం, చలిగుబులుసంగీతం, జంపకానాసంగీతం, ఊతీతసంగీతం, ఉపాహారసంగీతం, కాపిరైటు సంగీతం, కళ్యాసంహారసంగీతం, పీరభద్ర సంగీతం, పీరపైరవ సంగీతం, ఇత్యాదులు చాలావున్నయ్ వీటిలో ఒక్కదాన్నే తీసుకొని వాటి విపులంగా వివరించుతాను

కుంధపోతిసంగీతం - అది లోకంలో ఈ సాంప్రదాయాన్ని ఉత్తరదేశంనుంచి కీర్తిశేషులైన ఒక మహాగాయకులు ఆంధ్రదేశానికి తెచ్చినట్టు ప్రతీతి సక్కుబాయి వాటకంలో త్రిగృష్ణాహ్వాన్ రించి, కీర్తిశేషులు. బంధముతో లగే అని యెత్తుపని ఆకారప్రోహణను కుంభద్రోణంగా వర్ణించి వలిసేవారు. ఆకారంగా అసాంప్రదాయానికి కుంధపోతసంగీతమనే ప్రతీతిపచ్చింది. ఆయనతరువాత అసాంప్రదాయాన్ని అనుకరించినవారు దేశంలో చాలామంది వమోజనులు ఐనులు దేరారు. అంతేగాక బొంబాయినుంచి ఈ ప్రాంతంలో పర్యటించి వెళ్ళి మరిఒక సుప్రసిద్ధ క్రొత్తరాహిత్యగాయకుల వల్ల ఈ సాంప్రదాయానికి మరింత విస్తృతవ్యాప్తి కలిగింది.

"కుప్పకూర్చుసంగీతం - సాంప్రదాయానికి దీనికి స్వరూపస్వభావాలలో పెద్ద భేదా యేమీలేకుండాగాని, ఇదిశాస్త్రబద్ధమైనది ఆకారప్రోహణనాడటం దానికి కల విశిష్టత కాంభోజ్యాదిరాగాల ఈ సాంప్రదాయానికి సంబంధించి మనకి కొన్ని వర్ణాలు వ్యాప్తిలోవున్నయ్ చిట్టస్వరం మిత్రం వగైరా ఈసాంప్రదాయం లోనుంచి ఉద్భవిలినవే ఈ సాంప్రదాయం లోనుంచి ఉద్భవిలినవే ఈసాంప్రదాయాన్ని ప్రపంచించటంలో కలప్రత్యేకత యేమంటే మూకాయి తీళేపరికి కృదంగం పడియూకా, గాయకుని పుకితోడా పగిలిపోవాలి ముందుపీటేని కూర్చుని తల ఊపేవారికిలకాయలు ఊడి బరమీద పడిపోవాలి వెనకజట్టు కొంచుకునే జాక్షీ కాత్య మార్దంగికుడైతే ముడిపూడి, అకారడాచరులపుల, చుట్టూవున్న గాళ్ల చక్కళ్ళన్నీ ప్రేగులు పోయి రక్తాలు ప్రవించాలి.

సువ్వాపాయసుసంగీతం - ఈసాంప్రదాయానికి పైరెండు సాంప్రదాయాలుహంగలేదా యేమిటంటే, గాయకునిగొంతు నుంచ్రస్థాయిలను వదలిపెట్టి లేదు. వీణపుట్ట పారణులు పంచమం తెంపిపోరకేయువన్ను ఆకారప్రోహణ, మలేరియా జ్వరం వచ్చినవాడికి చలిగుబుల్లువచ్చినట్టు ఉండుడి జూలుగు వినిపిస్తూవుంటుంది.

గూబతీపుసంగీతం.-దీనికి మంద్ర, ప్రతి మధ్యమ మధ్యమా లుంపెవ్ ఒక ఉక్కుతీగమీద గాయపడు, పిప్పిపింటితో బాధపడుతున్న వాడిలాగు, గూబను అరచేత్తో కొత్తిపట్టి ఆకాశం అర్పుకు పోయేలాగు పెకి అరిచేస్తూవుంటాడు. మధ్యమధ్యగొంతును, కంజరిని తడిపినట్టు చన్నీళ్ళతో తడుపుకూవుండటం ఈ సాంప్రదాయంలో ప్రత్యేక లక్షణం.

రుబ్బురోటి సంగీతం - కాగాలా పనలో, కాపికొన్ని స్థాయిలను తీసుకొని వాటిమధ్య రుబ్బు పాత్రాన్ని తిప్పిట్టు "తిదరినవాం, తిదరినవాం" అంటూ సుళ్లుతిప్పుతూ వుండటం ఈ సాంప్రదాయానికి గల విశిష్టత బొటనవ్రేలుపాత్రం గుడులుపైకి తిప్పి పాత్రం ఆకారంలోనిగించి, గాయకుడు పాటపాడినంతసేపు శాలిలో తిప్పుతూవుండటం ప్రత్యేక లక్షణం.

[మిగతా వ్రాయంగం వచ్చేవారం]

నుఘటి.

BYNIN AMARA
బైనిన్ అమారా యౌవనశక్తిని చేకూర్చును!
✔ బైనిన్ అమారా మానవ చైతన్యశక్తి మరుగు కలిగింపబడుట అమూల్యమైన టానిక్
ఇందులో చేర్చబడిన ముఖ్యమగు ఆహారపదార్థములు మీ శరీరమున కంతటికి బలము విచ్చును మీరు ఎప్పుడు వత్తిడిగా ఉండరు.
✔ ఏ వయస్సుగల స్త్రీ పురుషులయినను బైనిన్ అమారావలన తప్పక లాభము పొందగలరు జబ్బుపడి కోలుకొనుచున్నప్పుడు బలహీనముగా మన్నప్పుడు, క్షీణించిన వయస్సులోను ఇంతకంటే మంచి టానిక్ లేదు
Allenbury's
అలెన్‌బరీస్ ఔషధము
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో స్థాపించబడినది)
క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా.
ధరూనూర్ బిల్డింగ్సు,
వర్సిరోడ్ పెహతారోడ్, బొంబాయి.

A SPW Product
MILK OF MAGNESIA
EXCELLENT ANTACID AND MILD LAXATIVE
STANDARD PHARMACEUTICAL WORKS LTD. CALCUTTA
సోల్ డిస్ట్రిబ్యూటర్లు
స్టాండర్డ్ ప్రొడక్ట్సు లిమిటెడ్,
9, కెంబిడాస్ వీధి, మద్రాసు.